క్లుప్తంగా

విద్యార్థులకు అవగాహన సదస్సు

నిజామాబాద్అర్బన్: గిరిరాజ్ కళాశాలలో శుక్ర వారం బీబీఏ విద్యార్థులకు అవగాహన సద స్సు నిర్వహించారు. కళాశాల విద్యా సంచాలక కార్యాలయం జాయింట్ డైరెక్టర్ రాజేంద్రసింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ప్రతి వస్తువు, సేవ వినియోగదారు నికి నేరుగా అందించేలా వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను రూపొందిస్తున్నాయని చెప్పారు. ఇందులో భాగంగా లాజిస్టిక్ రంగం లో నిపుణులను తయారుచేసే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కోర్సును ప్రవేశ పెట్టింద న్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి వ్యాపార, వర్తక రంగాలలో అవకాశాలు ఎక్కువగా ఉం టాయన్నారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, రవి కుమార్, అబ్దుల్ రఫిక్ పాల్గొన్నారు.

'మేడిగడ్డ' కుంగిపోవడంపై విచారణ జరపాలి



ఖలీల్‌వాడి: మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డి మాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాల యంలో ఆయన మాట్లాడారు. వంతెన కుంగి పోవడం వెనుక కాంట్రాక్టర్లు, అధికారుల ని ర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. వై ఓమ య్య,బాజన్న, మోహన్, సలీం పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



ధర్పల్లి: డిచ్‌పల్లిలో ఈ నెల 29న నిర్వహించే పద్మశాలి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవం తం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్, కృష్ణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. శ్రీనివాస్, చిలుక రాజేశ్వర్ పాల్గొన్నారు.

బాజిరెడ్డికి సన్మానం



మోపాల్: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజి రెడ్డి గోవర్ధన్‌ను మోపాల్ మండల మున్నూరు కాపు నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో అండగా నిలబడుతామని, బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేస్తామని బాజిరె డ్డికి తెలియజేశారు. గుత్ప రఘు, సురేష్, సాయిరెడ్డి, గణేష్, మహేష్, నర్సారెడ్డి, గణప తి, బంటు సంతోష్, కోల గంగాధర్, ఆకుతోట సాయన్న, రాములు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌కు ఎంపిక



పెర్కిట్: ఇంటిం ట ఇన్నొవేటర్ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మండలం సుర్బి ర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయి చరణి టీఎస్ వర్క్‌షాప్‌కు ఎంపికై ంది. పాఠశాల గైడ్ టీచర్ రఘునాథ్ ఆధ్వర్యంలో ఆమె రూపొందించిన కరెంటు లేకుండా బ్రిక్స్ లిఫ్టింగ్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికై ంది. ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేయడానికి అధికారులు టీఎస్ వర్క్ షాప్‌కు ఎంపిక చేసి నట్లు పాఠశాల హెచ్‌ఎం నారాయణ తెలి పారు. గైడ్ టీచర్ రఘునాథ్, విద్యార్థిని సాయి చరణిని హెచ్‌ఎం అభినందించారు.

విద్యారంగంపై చిన్నచూపు



ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగాన్ని పూర్తిగా విస్మరించిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆజాద్ అన్నారు. ఆర్మూర్‌లోని కుమార్ నారాయణ భవన్‌లో ఆర్మూర్ డివిజన్ పరిధిలోని పీడీఎస్‌యూ నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను, విద్యార్థులకు మోసం చేసిన పార్టీలను నిలదీయాలన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మేనిఫెస్టోలో ఉద్యో గాల ఊసేలేదన్నారు. సమావేశంలో పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, సహాయ కార్యదర్శులు దుర్గా ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఏజెంట్ రేవంత్‌రెడ్డి

- గత ప్రభుత్వాల హయాంలో కులవృత్తులు నాశనం
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అబద్ధాల కోరు, చంద్రబాబునాయుడు ఏజెంటని, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బా జిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి లోని జీ కన్వెన్షన్‌లో రూరల్ నియోజకవర్గ గొల్ల కు ర్మల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించా రు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి గొల్ల, కుర్మలు భారీ సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నుంచి తనపై పోటీకి రాజకీయ ఉ ద్దండులైన డి శ్రీనివాస్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శనిగరం సంతోష్‌రెడ్డి కంటే పెద్ద నాయకులు రారు కదా అన్నారు. డీఎస్, పోచారం, సంతోష్‌రెడ్డి లాం టి నాయకులను ఓడించిన చరిత్ర తనదన్నారు. గత ప్రభుత్వాలు కులవృత్తులను నాశనం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వా త సీఎం కేసీఆర్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు సమప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రం గాల్లో ముందుకు తీసుకెళ్తుందన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా వృద్ధి చెందాలని సబ్సిడీపై గొర్రెల పం పిణీ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చాక విడతల వారిగా ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంచుతామన్నారు. సంక్షేమం, అభివృద్ధి చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. గత ఎన్నికల్లో తన ను 30వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, ఈ సారి 50వేలకు పైగా ఓట్ల మెజార్టీ తో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మె ల్సీ వీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నో అద్భుతమైన పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మితే ఆగమయ్యేది మనమేనన్నారు. అంతకు ముందు జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు గొర్రె పిల్ల, గొం గడిని బహూకరించారు. జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐ డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జిల్లా యాద వసంఘం అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, లింగం యాదవ్, దండు నర్సయ్య, రాజారాం యాదవ్, నరాల సుధాకర్, ఆంజనేయులు, మంజుల యాద వ్, కలగర శ్రీనివాసరావు, చింత శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





జక్రాన్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, గడ్కోల్‌లో..

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఎంపీడీవో బ్రహ్మానందం శుక్రవారం ప్రారం భించారు. మండల వ్యవసాయ అధికారి దేవిక మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కోవాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. అర్గుల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ అప్పాల రాజన్న, సీఈవో తిరుపతిరెడ్డి, ఏఈవోలు వెంక టేష్, భాస్కర్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్, మైలారం, నర్సింగ్‌పల్లి, న్యావనంది, చిన్నవాల్గోట్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్ర వారం ప్రారంభించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, సీఈవో మహ్మద్ అలీ, ఏఈవో సతీష్, సిబ్బంది రాజారెడ్డి, గిరిధర్, గడ్కోల్‌లో వీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఐకేపీ సీసీ రాజేందర్, వీవో ఏలు స్వామి, శ్యామల పాల్గొన్నారు.



పాల్దా సహకార సంఘంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా సొసై టీలో శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్ర యించి మద్దతు ధర పొందాలని మండల వ్యవ సాయ అధికారి హీరా జాదవ్ సూచించారు. ఏఈ వో జ్ఞానేశ్వర్‌రెడ్డి, సీఈవో రాకేశ్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నెలవారి మరమ్మతుల్లో భాగంగా శనివారం నగరంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అం తరాయం ఏర్పడుతుందని డీఈ టౌన్1, 2 చంద్రశే ఖర్, తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌస్, తిలక్ గార్డెన్, వినాయక నగర్, బోర్గం , దుబ్బ, న్యూ కలెక్టర్ ఆఫీస్, ముబారక్ నగర్, సుభాష్ నగర్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, న్యూ హౌసింగ్ బోర్డు, గూపన్‌పల్లి పరిధిలో కరెంట్ ఉం డదని ప్రజలు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి: మాదవ్‌నగర్ సమీపంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల బాలుర-2 కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌శ్వేత తెలిపారు. పీజీ(కెమిస్ట్రీ), బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు ర్హులని వివరించారు. ఆసక్తి గల వారు 29లోపు కాలేజీలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



జక్రాన్‌పల్లి: బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినేశ్ కులాచారి సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పన్నా ప్రముఖ్ సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వ మేనని అన్నారు. చాంద్‌మియాబాగ్ సర్పంచ్ బాద వత్ కిషన్‌నాయక్, బీజేపీ నాయకులు గద్దె భూమన్న, పద్మారావు, శ్రీనివాస్‌గౌడ్, కొప్పు రాజేందర్, జగడం పోశన్న, భూషన్, దత్తాద్రి, శ్యామ్ పాల్గొన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయం



ప్రచారం చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: నగర అభివృద్ధే తన లక్ష్యమని బీజేపీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారా యణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 37వ డివిజన్‌లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. అంతకుముందు విఠలేశ్వర ఆలయంలో, మారుతీ మందిరంలో పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో నగరాన్ని భ్రష్టు పట్టించిందని విమర్శిం చారు. సుందరీకరణ పేరుతో రూ.వేల కోట్ల అవి నీతికి పాల్పడ్డారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలాగైతే ఏటీఎంలా మారిందో.. బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యేకు బొడ్డెమ్మ చెరువు ఏటీఎంలా మారిందని ఆరోపించారు. నేటికీ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు పూర్తి కాలేదని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వని ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రశ్నిం చారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసి అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశానని, భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా కొనసాగిస్తానని తెలిపారు.

మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారా యణ, మాస్టర్ శంకర్, సుక్క మధు, బూర్గుల ఇం దిరా వినోద్, ఎర్రం సుధీర్, బంటు వైష్ణవి, పం చరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇల్లెందుల ప్రభాకర్, ఇప్పకా యల సుమిత్ర కిశోర్, చందుపట్ల వనిత శ్రీనివాస్, పంచరెడ్డి లావణ్య, భరత్ భూషణ్, గంగాధర్, శ్రీనివాస్, మహేష్, మురళి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ గోపి



ఇందల్వాయి: ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగాపూర్ గ్రామా నికి చెందిన ఇమ్మడి గోపి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. రేవం త్ రెడ్డి కండువా కప్పి గోపిని పార్టీలోకి ఆహ్వానిం చారు. ఇమ్మడి గోపి భార్య లక్ష్మి ప్రస్తుతం గౌరారం సర్పంచ్‌గా ఉన్నారు. ఇటీవల ఈటల రాజేందర్‌తో సన్నిహితంగా ఉన్న గోపి రూరల్ నియోజకవర్గ బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు.

అక్కడ అమలు చేసి ఓట్లు అడగాలి

- మంత్రి ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ: కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో చేపడుతున్న సంక్షేమ పథ కాలను అమలు చేసి ఇక్కడ ఓట్లు అడగాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముప్కాల్‌లో, మెండోరా మండలం పోచంపాడ్ కూడలి వద్ద గల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో, ముఖ్య కార్యకర్తలతో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు, రూ.రెండు వేల పింఛన్ అందడం లేదన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో సం క్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలు అభివృద్ధి పనులను చూపి ఓటు అడగ లన్నారు. ప్రజలు ఆలోచన చేసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

అభివృద్ధికి మారుపేరు తెలంగాణ

తెలంగాణ అభివృద్ధికి మారు పేరుగా మారిందని మాజీ స్పీకర్, రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి అన్నారు. 1995లో ఓ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే ఎంతో ఇబ్బంది ఉండేదన్నారు. ప్రస్తుతం ఊరికో సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు చెప్పారు. డాక్టర్ మధుశే ఖర్, కోటాపాటి నరసింహనాయుడు, ఎంపీపీలు సామ పద్మ, సుకన్య, జెడ్పీటీసీలు బద్దం నర్సవ్వ, తలారి గంగాధర్, వైస్ ఎంపీపీలు ఆకుల చిన్నరాజన్న, సరస్వతి, నాయకులు ముస్కు భూమేశ్వర్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

వేల్పూర్: మోర్తాడ్‌కు చెందిన దూదేకుల సంఘం సభ్యులు శుక్రవారం వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దూదేకుల సంఘం సభ్యులు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. మోర్తాడ్ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



ఇందల్వాయి: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గన్నారం శాఖలో ఖాతాదారుడైన గ్రామానికి చెందిన ఎరుగు శ్రీనివాస్ కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య స్వరూప రాణికి రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును బ్యాంకు సిబ్బంది శుక్రవారం అందజేశారు. మేనేజర్ టక్కుర్ సం తోష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, రీజినల్ మేనేజర్ నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ కిట్స్..

పెర్కిట్: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు హైదరాబాద్‌కు చెందిన యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ కిట్స్ అందజేశారు. సంస్థ ప్రతినిధి రోజా మాట్లాడుతూ గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి సంస్థ కృషి చేస్తుందన్నారు. ఎంఈవో రాజ గంగారాం, సంస్థ సభ్యులు స్వరూప, హరీష్, ఉపాధ్యాయులు జగదీష్, శ్రీని వాస్, లింబాద్రి, కృష్ణా రెడ్డి, భాను ప్రకాష్, మాలతి పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి



ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ సురేశ్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా అన్నారు. శుక్రవారం వినాయ క్‌నగర్‌లోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లా డారు. ముదిరాజ్‌ల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నగరంలోని ముదిరాజ్ సంఘాలకు కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామని చెప్పారు. మరోసారి ఆశీర్వదిస్తే, పెద్దమ్మ తల్లి దీవెనలతో మరింత పట్టుదలతో పనిచేస్తాన న్నారు. మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్లు వెల్డింగ్ నారాయణ, మాజీ కార్పొరేటర్ జాలిగం గోపాల్, శివకుమార్, మాధవ్ రావు, యాదగిరి, మధుసూదన్, అనిల్, బాలరాజు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి శ్రావ్య గార్డెన్‌లో రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నగరంలో గొనె రెడ్డి సంఘం నిర్మాణానికి రూ.25 లక్షలు, దుబ్బా గురడి రెడ్డి సం ఘానికి రూ.5 లక్షలు మంజూరు చేశానని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి, మేయర్ దండు నీతూకిరణ్, ప్రభాకర్‌రెడ్డి, అంతరెడ్డి, లత, దేవేం దర్ రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

35, 36 డివిజన్లలో ప్రచారం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 35, 36 డివి జన్లు హమాల్‌వాడి, నాందేవ్‌వాడలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా ప్రచారం చేశారు. మొదట పాండురంగ విఠలేశ్వర ఆలయం లో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు పూర్తి చేశా మన్నారు.

ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద ఆర్‌యూబీ నిర్మించి ట్రాఫిక్ సమస్యను తీర్చామన్నారు. కారు గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, ప్రభాకర్ రెడ్డి, సూదం రవి చందర్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, బొబ్బిలి మురళి, ధాత్రిక పరమేశ్వర్, ఎర్రం గంగా ధర్ పాల్గొన్నారు.

జాగృతి కన్వీనర్‌ల నియామకం



కలిగోట్‌లో సమావేశమైన జాగృతి నాయకులు

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్ లోలో మండలంలోని ఆయా గ్రామాలకు భారత జాగృతి కన్వీనర్‌ల నియమించారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గ కన్వీనర్ మల్లెల సాయిచ రణ్, మండల కన్వీనర్ ఆకుల శ్రీకాంత్‌ల ఆధ్వర్యం లో మండలంలోని ఆయా గ్రామాల కన్వీనర్‌లను నియమించి నియామక పత్రాలను అందజేశారు. సాయిచరణ్ మాట్లాడుతూ జాగృతి సంస్థను బలో పేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచిం చారు. మండల యూత్ కన్వీనర్ ఆకాష్, ఆయా గ్రామాల కన్వీనర్లు నర్సయ్య, శ్రీనాథ్, భూమేశ్, విన్ను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని 23 గ్రామాలకు భారత జాగృతి గ్రామ స్థాయి కన్వీనర్లు, కో-కన్వీన ర్లను శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నియమించినట్లు మండల కన్వీనర్ మహిపాల్ యాదవ్ తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు నకు జాగృతి కన్వీనర్లు కృషి చేయాలని రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచంద్ సూచిం చారు. గన్నారం గంగాధర్ గౌడ్, అరవింద్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నిజామాబాద్అర్బన్: నగరంలోని నలంద పాఠశా లలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో పాఠ శాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితం డ్రులు రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో ఇతరుల ప్రాణాలు ఎలా కాపాడాలని డాక్టర్ శ్రీశైలం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మురళి కృష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజ నేయులు, తోట రాజశేఖర్, హెచ్‌ఎం పద్మావతి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	76,300
22 క్యారెట్స్	57,535	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 లింగోచ్చా-(తెలుగు)-10.30
భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30, 10.30

స్క్రీన్-2 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30
లియో(తెలుగు)-1.25,7.30,10.35

స్క్రీన్-3 ఒక్కడే-1(తెలుగు)-10.30
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 తేజస్(హిందీ)-12.45
లియో(తెలుగు)-3.25 10.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50

స్క్రీన్-2 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35
తేజస్(హిందీ)-4.40,7.20,10.00

స్క్రీన్-3 లింగోచ్చా(తెలుగు)-12.40
భగవంత్ కేసరి(తెలుగు)-3.40
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05
దిమహి(తెలుగు)-10.10

స్క్రీన్-4 ఒక్కడే-1(తెలుగు)-1.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55
ఓట్(తెలుగు)-7.20
భగవంత్ కేసరి(తెలుగు)-10.20

దేవి టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్ మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ లియో(తెలుగు)

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899